RNI NO :Title-Code :-TELTEL02102
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దినపత్రిక
అనుక్షణం ప్రజలపక్షం...
ప్రచురణ : హైదరాబాద్, | బుధవారం 7-2 -2024 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 137 | పేజీలు : 4 | వెల : 5-00



ఆ రెండు సినిమాలతో చిరంజీవి ఎందుకు సక్సెస్ అందుకోలేక పోయడంటే..?

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పనిచేయుటకు
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.
ఎడిటర్ : బిర్రు కరుణాకర్
Cell: 9701249103

## కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు వెళ్తే
# తీవ్రం అన్యాయం



హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు వెళ్తే తెలంగాణకు తీవ్రం అన్యాయం జరుగుతుందని.. కాంగ్రెస్‌కు ప్రాజెక్టులు, నీళ్ల గురించి అవగాహన లేదని మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు.

అసలు కేసీఆర్‌కు నీళ్ల గురించి ఏం అవగాహన లేదని అన్నారు. కేసీఆర్‌కు నీళ్ల గురించి ఏం తెలియదు కాబట్టే కూలిపోయే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీకి నీళ్ల పూర్తి అవగాహన ఉంది కాబట్టే కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు. నీళ్ల పేరుతో నిధులు దోచుకోవటమే కేసీఆర్ తెలుసని.. అలా చేయటం కాంగ్రెస్‌కు తెలియదని అన్నారు. ఇక.. టీఆర్ఎస్? నిర్వహించే నల్గొండ సభ కంటే ముందే కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు.

# ఇండియా కూటమిపై కాంగ్రెస్ నేత ప్రమోద్ కృష్ణమ్ సంచలన వ్యాఖ్యలు




లక్నో జర్నలిస్ట్ వార్తఇండియా కూటమిపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత ప్రమోద్ కృష్ణమ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి పుట్టగానే దానికి ఎన్నో వ్యాధులు సంక్రమించాయని, ఆ తర్వాత అది వెంటిలేటర్‌పైకి వెళ్లిందని ప్రమోద్ అన్నారు.

వెంటిలేటర్‌పై ఉన్న ఇండియా కూటమికి ఇటీవలే జేడీయూ చీఫ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ పాట్నాలో అంత్యక్రియలు పూర్తి చేశారని చెప్పారు.
ఇప్పుడిక ఇండియా కూటమి అనేది ఉనికిలో ఉందని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు. కాగా, ప్రమోద్ ఇటీవలే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపైనా పదునైన విమర్శలు గుప్పించారు. దేశంలో అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధపడుతుంటే ఒక్క కాంగ్రెస్ మాత్రం 2029 ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోందని వ్యంగ్యాస్త్రం సంధించారు.
గత వారమే ఒక విషయమై ప్రమోద్ ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ఆయన చేసిన వ్యాఖ్యలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆయన త్వరలో కాంగ్రెస్‌ను వీడీ బీజేపీ తీర్థం పుచ్చుకుంటారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. ప్రమోద్ గత ఎంపీ ఎన్నికల్లో లక్నో నుంచి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేశారు.

## 42% రిజర్వేషన్లు కల్పించాలి

- కులగణన చేపట్టి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలి
- పూర్తిస్థాయిలో అమలుకు బీసీ మేధావులు గళమెత్తాలి
- పూలే విగ్రహంపై ఏప్రిల్ 11లోగాప్రకటన చేయాలి



వరంగల్,జర్నలిస్ట్ వార్తకరీంనగర్ రౌండ్‌టేబుల్ సమావేశాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించిన మేరకు ఆరు నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఆగమాగంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. బీసీ హకుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా మంగళవారం వరంగల్, కరీంనగర్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

## 2 లక్షల మందితో
# కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

- బీఆర్ఎస్ సభకు పోటీగా కాంగ్రెస్ సభ!

2 లక్షల మందితో నల్లగొండలోనే ఏర్పాటు...

- ప్రియాంకాగాంధీ హాజరు.. అదే సభలో మరో
- రెండు గ్యారంటీల అమలు ప్రకటన
- ప్రదేశ్ ఎన్నికల కమిటీ భేటీలో నిర్ణయం!
- ప్రతి ఎంపీ సీటుకూ మూడు పేర్లు పంపనున్న కమిటీ



హైదరాబాద్: జర్నలిస్ట్ వార్త నల్లగొండలో బీఆర్ఎస్‌నిర్వహించనున్న బహిరంగ సభకు పోటీగా 2 లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుంది. గాంధీ భవన్‌లో మంగళవారం ప్రదేశ్ ఎన్నికల కమిటీ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈ మేరకు ప్రతిపాదించగా అందుకు సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని విశ్వసనీయంగా తెలియ వచ్చింది. సభకు ప్రియాంక గాంధీని ఆహ్వానించడం ద్వారా బీఆర్ఎస్‌కు చెక్ పెట్టాలని, సభను విజయవంతం చేసే బాధ్యత తాను తీసుకుంటానని కోమటిరెడ్డి పేర్కొన్నట్లు సమాచారం. ప్రియాంక సభలోనే మరో రెండు గ్యారంటీలైన గృహజ్యోతి కింద 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్‌సిలిండర్ పథకాలను ప్రకటించాలని నిర్ణయించారని తెలిసింది.నేటి మధ్యాహ్నంలోగా ఎంపీ అభ్యర్థుల షార్ట్‌లిస్ట్..
రాష్ట్రంలోని ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఒకరి నుంచి ముగ్గురు ఆశావహుల పేర్లను ఎంపిక చేసి ఏఐసీసీకి పంపాలని ఎన్నికల కమిటీ నిర్ణయించింది. లోక్‌సభ అభ్యర్థిత్వాల కోసం వచ్చిన 306 దరఖాస్తులను పరిశీలించింది. వాటిలో సామాజిక న్యాయం, గెలుపు అవకాశాల ప్రాతిపదికన ఒక్కో నియోజకవర్గం నుంచి ఒకరి నుంచి ముగ్గురు పేర్లను టిక్ పెట్టనుంది. ఎన్నికల కమిటీ నిర్ణయించింది. లోక్‌సభ అభ్యర్థిత్వాల కోసం వచ్చిన 306 దరఖాస్తులను పరిశీలించింది. వాటిలో సామాజిక న్యాయం, గెలుపు అవకాశాల ప్రాతిపదికన ఒక్కో నియోజకవర్గం నుంచి ఒకరి నుంచి ముగ్గురు పేర్లను టిక్ పెట్టనుంది. ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం 2 గంటల్లోగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీకి పీఈసీ సభ్యులు ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్ట్‌ను సీల్డ్ కవర్‌లో సమర్పించనున్నారు.

# చెరువుల ఆక్రమణలపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు

- రువుల ఆక్రమణలను తీవ్రంగా పరిగణించాలి
- లేదంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు
- అడ్వొకేట్ కమిషనర్లుగా ఇద్దరు న్యాయవాదుల నియామకం
- 3 వారాల్లో 16 చెరువులపై నివేదిక ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ మార్చి 11కు వాయిదా



హైదరాబాద్:జర్నలిస్ట్ వార్త ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని చెరువుల శిఖం, ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్), ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, సీసీ కెమెరాల ఏర్పాటు సాధ్యాసాధ్యాలు, చుట్టూ కంచె ఏర్పాటు.. తదితర అంశాలపై తనిఖీలు నిర్వహించేందుకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్(డీఎస్‌జీ) గాడి ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ జీపీ శ్రీకాంత్‌రెడ్డిని అడ్వొకేట్ కమిషనర్లుగా హైకోర్టు నియామించింది. రెండు జిల్లాల పరిధిలోని 16 చెరువులను పరిశీలించి మూడు వారాల్లో స్థాయి నివేదికను సీల్డ్ కవర్‌లో అందజేయాలని ఆదేశించింది. అంతరించిపోతున్న చెరువులను కాపాడేందుకు వీరిని నియమించినట్లు చెప్పింది. దీనికంతటికీ అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని స్పష్టం చేసింది. 'భవిష్యత్ తరాలు బాగుండాలన్నదే మా అభిమతం.ఒకప్పుడు హైదరాబాద్‌ను సరస్సుల నగరంగా పిలిచేవారు. ఇప్పుడు చాలా చెరువులు, సరస్సులు ఆక్రమణలతోఅంతరించిపోయాయి. లేదంటే భవిష్యత్ తరాలు క్షమించవు'అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే వ్యాఖ్యానించారు.

# చంద్రుని అరుదైన ఫొటో !



**కాలిఫోర్నియా: జర్నలిస్ట్ వార్త**చంద్రుడంటే భూమి మీదున్న ప్రతి ఒక్క రికి ఆసక్తి ఉంటుంది. ఇటీవల భారత్ చంద్రయాన్ మిషన్ సక్సెస్ అయినప్పటి నుంచి చంద్రుని గురించి తెలుసుకో వాలన్న ఉత్సుకత ప్రతి ఒక్కరిలోనూ మరింత పెరిగింది.దీంతో చంద్రునికి సంబంధించి ప్రపంచంలో ఏ దేశానికి చెందిన స్పేస్ ఏజెన్సీ ఎలాంటి ప్రకటన చేసినా ఇటీవలి కాలంలో అది సంచల నంగా మారుతో ంది.ఈ క్రమంలోనే అమెరికన్ స్పేస్ ఏజెన్సీ నాసా తాజాగా ఈ నెల 4న ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన అమావాస్యకు దగ్గరగా ఉన్న అర్ధ చంద్రుని(వేనింగ్ క్రిసెంట్ మూన్) అరుదైన ఫొటో నెటిజన్లను విశేషంగా ఆకర్షిస్తోంది. అమావాస్యకు దగ్గరగా ఉన్నపుడు చంద్రుడు భూమి మీద నుంచి చూసే వాళ్లకు కొద్ది కొద్దిగా అదృశ్యమ వుతూ కనిపిస్తాడు. ఈ సమయంలో భూమి మీద ఉన్నవాళ్లకు కనిపించని పక్క చంద్రునిపై సూర్య కాంతి పడిన చిత్రాన్ని నాసా ఒడిసిపట్టింది. ఈ చిత్రం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




## ఆరు గ్యారంటీలు ప్రజల పాలిటగారడీగా మారాయి : కిషన్ రెడ్డి

# ముస్లిమ్‌లు 5 పూటలా విధిగా నమాజ్ చేయాలని ప్రవక్త ఎందుకు చెప్పారు ?

## బుధవారం షబే మేరాజ్



ఒకానొకసారి యుద్ధంలో హజ్రత్ అలీ (రజి)కి విషపు బాణాలు గుచ్చుకుంటాయి. ఆయన్ను చెట్టుకు కట్టేసి బాణాలు తొలగిద్దామని వైద్యుడు సూచిస్తాడు.దానికి హజ్రత్ అలీ ఒప్పుకోరు. బాణాలు తీసే క్రమంలో నొప్పి భరించలేనంతగా ఉంటుందన్నాడు వైద్యుడు. 'అయితే, నేను నమాజ్‌లో లీనమైనప్పుడు బాణాలు తొలగించండి' అన్నారు హజ్రత్ అలీ. అంతలోనే నమాజ్ వేళయింది. హజ్రత్ అలీ ప్రార్థనకు పూనుకున్నారు. అప్పుడు వైద్యులు బాణాలను తొలగించారు. నమాజ్‌లో ఉన్న హజ్రత్ అలీ (రజి) బాణాలు తొలగించిన సంగతిని కూడా గుర్తించలేదు. ప్రార్థనా సమయంలో శ్రద్ధాభక్తులు ఎలా ఉండాలో వివరించడానికి ఉలేమాలు ఈ కథను ఉటంకిస్తారు.

ఇస్లామ్ ఐదు మూల స్తంభాల్లో నమాజ్ ఒకటి. అల్లాహ్‌ను విశ్వసించేవారు ఐదు పూటలా నమాజ్ విధిగా చేయాలన్నది దైవ ఆదేశం. అల్లాహ్ ఆదేశాలు, ఇస్లామ్ ధర్మ విధి విధానాలు జిబ్రీల్ దూత ద్వారా ముహమ్మద్ ప్రవక్త (స) వరకూ చేరాయి. అవన్నీ ఖురాన్ రూపంలో నిక్షిప్తంగా ఉన్నాయి. ఐదు పూటలా చదివే నమాజ్ ప్రవక్తకు అల్లాహ్ ఇచ్చిన కానుక. జిబ్రీల్ దూత ప్రవక్తను రాత్రికి రాత్రి సప్త ఆకాశాల పైనున్న అల్లాహ్ దగ్గరికి తీసుకెళ్లాడు. అక్కడ అల్లాహ్ నమాజ్‌ను ప్రవక్తకు కానుకగా అందించాడు. ఈ అపురూప ఘటన జరిగిన రోజును 'షబే మేరాజ్'గా ముస్లిమ్‌లు జరుపుకొంటారు. ఇస్లామియా కాలమానం ప్రకారం రజబ్ నెల 27వ తేదీన ఈ ఘటన జరిగింది.

ఇస్లామ్ చరిత్రలో, ఖురాన్ గ్రంథంలో షబే మేరాజ్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. అందుకే, ముస్లిమ్‌లు ఐదు పూటలా విధిగా నమాజ్ చేయాలని ప్రవక్త ఉద్బోధ. నిర్ణీత వేళల్లో నమాజ్ చేసేవారంటే అల్లాహ్‌కు ఎంతో ప్రీతి అని ప్రవక్త (స) చెప్పేవారు.

# కేసీఆర్‌కు భారీ షాక్..

## కాంగ్రెస్ పార్టీలోకి BRS సిట్టింగ్ ఎంపీ



పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగలింది. పెద్దపెల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత అనుహ్యంగా గులాబీ పార్టీకి గుడ్ చెప్పారు.బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన ఆయన కాంగ్రెస్ గూటికీ చేరారు. ఢిల్లీలో ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ ఆధ్వర్వంలో ఇవాళ వెంకటేష్ నేత కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఆయన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. కేసీ వేణుగోపాల్ సమక్షంలో ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి వెంకటేష్ నేతను కేసీ వేణుగోపాల్ పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీతో పాటు మరో బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ మరోసారి ఇచ్చేందుకు గులాబీ బాస్ నిరాకరించడంతో వెంకటేష్ నేత పార్టీ వీడినట్లు తెలుస్తోంది.

# ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట గారడీగా మారాయి : కిషన్ రెడ్డి



హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ పాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిఅసంతృప్తి వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూ ర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపించారు. అప్పులు (%ఱఅషబతీ ఎవవ్ం%)తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమా వేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

# మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మరో 60 గ్రూప్-1 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గతంలో 503 పోస్టుల భర్తీకి టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే.కొత్తగా పోస్టులను మంజూరు చేయడంతో వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని ఆదేశించింది. అయితే ఈ పోస్టులకు సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇవ్వాలా..? లేదా.. పాత నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ జారీ చేసే దిశలో టీఎస్‌పీఎస్సీ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.503 గ్రూప్-1 పోస్టుల భర్తీకి గానూ గతేడాది జూన్ 11వ తేదీన టీఎస్‌పీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహించిన సంగతి తెలిసిందే. అయితే కోర్టు ఈ పరీక్షను రద్దు చేసింది. ఈ పరీక్ష కోసం 3,80,081 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 2,32,457 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# ఆ కాల్పుల పాపం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీదే : ఇంద్రకరణ్‌రెడ్డి



నిర్మల్, ఫిబ్రవరి 6 దాదాపు 40 ఏళ్ల క్రితం అప్పటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా అంజయ్య ఉన్న సమయంలోనే ఇంద్రవెల్లిలో ఆదివాసులను బలి తీసుకున్నారని, నాటి ఇంద్రవెల్లి కాల్పుల పాపం ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీదేనని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడిఅన్నారు. మంగళవారం నిర్మల్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అప్పట్లో సంచలనం సృష్టించిన ఇంద్రవెల్లి పోలీస్ కాల్పుల ఘటనను యావత్ భారతదేశం ముక్తకంఠంతో ఖండించిందన్నారు. గత చరిత్ర తెలియని ఇప్పటి కాంగ్రెస్ నేత, సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఇంద్రవెల్లిలో సభ నిర్వహించి అమరులకు నివాళులు అర్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు ఆదివాసులను పట్టించుకున్న పాపాన పోలేదని, కేవలం గిరిజనుల ఓట్ల కోసమే ఇంద్రవెల్లిలో రేవంత్‌రెడ్డి సభ పెట్టారని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన, ఆదివాసీ గూడేలు అభివృద్ధి చెందాయని ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అడవి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ సారథ్యంలోని గత ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేసిందన్నారు. తండాలను, గూడేలను పంచాయతీలుగా మార్చి 'మా ఊళ్లో-మా రాజ్యం' నినాదాన్ని సాకారం చేశామన్నారు. విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలను మెరుగుప ర్చడమే కాకుండా మారుమూల పల్లె బడుల్లో ఆంగ్ల విద్యను అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు.

# కొమురవెల్లి మల్లన్న 3వ వారం ఆదాయం ఎంతంటే ?



చేర్యాల, ఫిబ్రవరి 6 : కొమురవెలి శ్రీ మల్లికార్జున స్వామి వారి 3వ ఆదివారం సందర్భంగా రూ.55,70,464 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి తెలిపారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా శనివారం రూ.3,69,032, ఆదివారం రూ.45,65, 237, సోమవారం రూ.6,36,195 ఆదాయం వచ్చిందన్నారు.గత సంవత్సరం 3వ వారానికి రూ.37,99,740 ఆదాయం స్వామి వారి ఖజానాకు సమకూరినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోల్చితే ఈసారి రూ.17,70,724 అదనంగా ఆదాయం వచ్చిందన్నారు. ఉత్సవాల సందర్భంగా స్వామి వారి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో గంగా శ్రీనివాస్, సూపరింటెండెంట్ నీల శేఖర్, ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, కమిటీ సభ్యులు, అర్చకులు, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# ఎట్టకేలకు ఎలుగుబంటిని బంధించిన అటవీ సిబ్బంది




మానకొండూరు: కరీంనగర్ జిల్లా మానకొండూరు చెరువు వద్ద ఎలుగుబంటి సంచారం కలకలం రేపింది. అటవీశాఖ సిబ్బంది, పోలీసులు తీవ్రంగా శ్రమించి దానిని బంధించారు.మంగళవారం తెల్లవారుజామున ఆలయం వద్ద చెట్టు పైకి ఎక్కి కూర్చున్న భల్లూకాన్ని చూసి స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అటవీశాఖ అధికారులకు సమాచారమందించారు. వరంగల్ నుంచి ప్రత్యేకంగా సిబ్బందిని రప్పించారు. మత్తుమందు ఇచ్చేలోపు అది అక్కడి నుంచి పరారైంది. ఆ తర్వాత వలలు ఏర్పాటు చేసి పట్టుకున్నారు. అనంతరం అక్కడి నుంచి అటవీశాఖ వాహనంలో తరలించారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు 10వేలు జరిమానా



బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కు ఆ రాష్ట్ర హైకోర్టు లో నిరాశ ఎదురైంది. 2022లో తనపై నమోదైన ఓ కేసును కొట్టియాలని అభ్యర్థిస్తూ ఆయన వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.రోడ్లను దిగ్బంధించి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించారంటూ నమోదైన కేసులో సీఎం సిద్ధరామయ్యకు రూ.10వేలు జరిమానా విధించింది. ఈ జాబితాలో కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సూర్జేవాలాతో పాటు మంత్రులు ఎంబీ పాటిల్, రామలింగారెడ్డి ఉన్నారు. అలాగే, మార్చి 6న ఎంపీ/ఎమ్మెల్యే ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుకావాలని ఆదేశించింది.
మార్చి నుంచి వందేభారత్ స్లీపర్.. తొలి రైలు ఈ రూట్‌లోనే!
గతభాజపా ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేఎస్ ఈశ్వరప్ప తన గ్రామంలో పనులకు 40శాతం కమీషన్ డిమాండ్ చేశారని ఆరోపిస్తూ సంతోష్ పాటిల్ అనే కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో సీఎం రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. ఇందులోభాగంగా నాటి సీఎం బసవరాజ్ బొమ్మై నివాసాన్ని ముట్టడించేందుకు సిద్ధరామయ్యతో పాటు ఆ పార్టీ సీనియర్ నేతలు మార్చ్ చేపట్టగా.. రోడ్లను దిగ్బంధించి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించారంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలన్న సీఎం సిద్ధరామయ్య అభ్యర్థనను తోసిపుచ్చిన హైకోర్టు ప్రజాప్రతినిధులు కూడా నిబంధనలు పాటించాలని సూచించింది.

# ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులకు చిక్కిన ఎలుగుబంటి



హైదరాబాద్ : మానకొండూరులో కలకలం సృష్టించిన ఎలుగుబంటి ఎట్టకేలకు అటవీ శాఖ అధికారులకు పట్టుబడింది. వివరాల్లోకి వెళ్తే..కరీంనగర్ జిల్లా మానకొండూరు ఎలుగుబంటిహల్‌చల్ చేసింది.మంగవారం ఉదయం 4 గంటలకు మానకొండూరు మండల కేంద్రంలోని చెరువు కట్టపై సంచరించిన భల్లూకం.. హనుమాన్ ఆలయం సమీపంలో ఉన్న ఓ ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించింది.గమనించిన వీధి శునకాలు వెంటపడటంతో అది అక్కడి నుంచి పారిపోయింది. కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారిపైకి చేరుకున్న ఎలుగుబంటి.. వాహనాలు చూసి భయపడి సమీపంలో ఉన్న చెట్టుపైకి ఎక్కి కూర్చున్నది. దానిని చూసి భయాందోళనలకు గురైన స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది ఎలుగుబంటిని పట్టుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ఎస్సీ హాస్టల్‌లో బాలికల ఆత్మహత్య..

## దోషులను కఠినంగా శిక్షించాలి : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ : భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మంగళవారం ఉదయం సందర్శించిన సంగతి తెలిసిందే. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఎస్సీ హాస్టల్లోని ఒకే గదిలో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కవిత ఆరా తీశారు.ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత మండిపడ్డారు. కవిత హాస్టల్‌ను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం
కమిటీ వేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది.ఈ సందర్భంగా కవిత ట్వీట్ చేశారు. ఇద్దరు బాలికలు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై తమ డిమాండ్‌కు స్పందించి.. ఆలస్యంగానైనా దర్యాప్తునకు విచారణ అధికారిని నియమించినందుకు ధన్యవాదాలు అని కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా, లోతుగా విచారణ జరిపించి కాలయాపన చేయకుండా ఇద్దరు బాలికల మరణానికి కారకులైన దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# కనిగిరిలో ముదురుతున్న వైసిపి వర్గ పోరు

-దద్దనాల ఇన్చార్జి మాత్రమే, అభ్యర్థి కాదు..

-మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు..

-స్వతంత్ర అభ్యర్థిగా ఉన్నా గెలిపించుకొని తీరతాం మన బలం ఏంటో చూపిద్దాం..

-కదిరికి నాయకుల భరోసా..

-కనిగిరి ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమీక్ష నిర్వహించిన కదిరి బాబురావు..%శ్రీ

ఒంగోలు : రాష్ట్రవ్యాప్తంగా వైసిపి అధిష్టానం అభ్యర్థుల మార్పు చేర్పులు కొనసాగించిన సంగతి మనకు తెలిసిందే, ఈ ప్రక్రియలో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి ఇన్చార్జిగా దద్దనాల నారాయణను కనిగిరి సమన్వయకర్తగా అధిష్టానం కేటాయించింది. దీనితో సెట్టింగ్ ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ తో పాటు ఆయన వర్గం ఒకపక్క అసమ్మతితో ఉన్న సందర్భం జరుగుతుండగా, అదే విధంగా మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు తో పాటు ఆయన వర్గం ఇన్చార్జిగా దద్దనాల ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ మంగళవారం కనిగిరి పట్టణంలో ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు ముఖ్య కార్యకర్తలు ఎట్టి పరిస్థితుల్లో మీరు అభ్యర్థిగా బరిలో ఉండాల్సిందేనని పట్టు పట్టారు. మన బలమేంటో చూపించాల్సిన సమయం వచ్చిందని అధిష్టానానికి తెలియజేయకపోతే మనం నష్టపోయే ప్రమాదం ఉందని, ఎట్టి పరిస్థితుల్లో మీరు అభ్యర్థిగా బరిలో నిలవాల్సిందేనని ముక్కుమ్మడిగా కదిరి బాబురావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయాన్ని మనం ప్రతి ఒక్కరం గౌరవించాల్సిందేనని తొందరపడి ఏ ఒక్కరు కూడా పార్టీ మార్పులపై దృష్టి పెట్టవద్దని 10, 15 రోజుల్లో మనకు అభ్యర్థి విషయంపై ఒక అవగాహన వస్తుందని వారికి సర్ది చెప్పారు. ఇప్పటివరకు కనిగిరి కి దద్దనాలను ఇన్చార్జిగా మాత్రమే అధిష్టానం ప్రకటించిందని అంతే తప్ప బరిలో నిలిచే అభ్యర్థి కానే కాదని నాయకులకు సూచించారు. అధిష్టానానికి బాబురావు సంగతి,మరియు ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ సంగతి,అలాగే దద్దనాల సంగతి, ప్రతి ఒక్కరి విషయాలు తెలుసునని, అధిష్టానం తొందరపడి నిర్ణయం తీసుకోదని మనందరం ఓపికతో ఎదురు చూడాలని హితవుపలికారు.





# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బేషరత్తుగా ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలి

- పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు




రాయపర్తి, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యాలు చేసిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళవారం కాంగ్రెస్ నాయకులు రాయపర్తి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు చినపాక ఎల్లయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తన స్థాయిని మరిచిపోయి, సభ్య సమాజం తల దించుకునేలా వ్యవహారించడం బాధాకరమన్నారు. తక్షణమే బాల్క సుమన్ బేషరత్తుగా ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు చిర్ర మల్లయ్య, గబ్బెట బాబు, చెడుపాక ఎల్లయ్య, ఇల్లందుల భగవాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మైముద్, ముఖ్య నాయకులు రెంటలా గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన ఎంకన్న, ఉల్లంగుల యాదగిరి, మచ్చ కుమారస్వామి, వశపాక రాజు, సుదగాని వెంకటేశ్వర్లు, చిర్ర మల్లయ్య, కళ్యాణ్ గౌడ్, నవీన్, అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం

- ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్



సంగెం, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): సంగెం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు అన్నారు. తక్షణమే తన వాక్యాలను వెనుకకు తీసుకొని రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, మండల మహిళ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్యారాణి, బ్లాక్ కాంగ్రెస్ అప్పాల కవిత, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, ఎస్సీసెల్ అధ్యక్షులు గుండేటి రాజు, సీనియర్ నాయకులు జనగాం రమేష్, బొమ్మల కట్టయ్య, నరసింహ నాయక్, దున్న రాజమల్లు, మాజీ సర్పంచులు ఇండ్ల రవి, పోతుల ప్రభాకర్, ఎల్లయ్య, పెద్దగొని లక్ష్మి నారాయణ, మండల ఉపాధ్యక్షులు గుల్లపల్లి చంద్రశేఖర్, దండ నరేష్, సదిరం చంద్రమౌళి, వివిధ గ్రామాల అధ్యక్షులు మెట్టుపల్లి భాస్కర్, మెట్టుపల్లి బాబు, లోహిత పబ్బోజు సత్యం, గుగులోతు స్వామి, బొమ్మల పెద్దస్వామి, నల్లబెల్లి కట్ల నాగరాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త కార్మిక బంధు సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వర్ధన్నపేట, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): ఈనెల 16న చేపట్టే దేశవ్యాప్త కార్మిక బంధు సమ్మె వాల్ పోస్టర్ మంగళవారం వర్ధన్నపేట మండల పరిధిలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్, సికెఎం హాస్పిటల్, సివిల్ సప్లై అమాలి వర్కర్స్ యూనియన్ వర్ధన్నపేట గోదాం వద్ద వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఇల్లందలో సమ్మెకు చెందిన వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గన్నారపు రమేష్, ఏఐటియుసి వరంగల్ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపెల్లి మునీశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్, సికెఎం హాస్పిటల్ అధ్యక్ష, కార్యదర్శులు కలకోట రాజు, నాగవెల్లి శంకర్, సివిల్ సప్లై హమాలీ కార్మికులు, మార్కెట్ యార్డ్ హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి తోటి జర్నలిస్టుల చేయూత



రాయపర్తి, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలం ప్రజాపక్షం సీనియర్ విలేకరి వలబోజు రవీంద్రా చారి ప్రమాదవశాత్తూ ఇటీవల మృతి చెందారు. మంగళవారం రాయపర్తి మండలానికి చెందిన తోటి విలేకర్లు ఆయన కుటుంబానికి చేయూత నిచ్చారు. తమవంతు సహాయంగా రవీంద్రా చారి కుటుంబ సభ్యులకు 36 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రంలో విలేకర్లకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరైన సంగతి తెలిసిందే. రవీంద్రా చారి మృతితో వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా మారింది. దీంతో ఆయన డబుల్ బెడ్ రూం నిర్మాణం నిర్మాణ దశలోనే నిలిచిపోయింది. తోటి విలేకర్లు ఆర్థిక సహాయం అందించడంతో పాటు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని ఆర్థిక సహాయం ఆశించారు. ఈ సందర్భంగా వారు 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రవీంద్రా చారి నిర్మాణ ఖర్చులకోసం అందజేశారు. సహాయాన్ని అందించిన వారిలో రాయపర్తి జర్నలిస్టులు మహమ్మద్ అఫ్సర్ పాషా, బొమ్మెర యాదగిరి, గిరక సురేష్, మచ్చ రాజు, మాచర్ల పరమేశ్వర్, పరుపాటి కిరణ్ కుమార్ రెడ్డి, పోగులకొండ అశోక్, మహమ్మద్ ఇబ్రహీం, పంతంగి వేణు, పల్లె రాజేందర్, మునుగోటి అనిల్, పసులాది నరేష్, గారె సందీప్, బరిగల శివ, ముద్రబోయిన శ్రీకాంత్, కొండపల్లి ప్రసాద్ రావు, ఐత మల్లేష్, గారె శ్రీనివాస్ ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలి



వర్ధన్నపేట, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళ ారం కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ఎస్సీసెల్ నాయకులు వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వాక్యాలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తన స్థాయిని విస్మరించి, ఇష్టారాజ్యంగా వ్యావరించడం మానుకోవాలన్నారు. తాను చేసిన అనుచిత వ్యాఖ్యలకు బేషరతుగా ముఖ్యమంత్రికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిన శాస్తి చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వారి వెంట మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అయోధ్యకు బయల్దేరిన రామభక్తులు



రాయపర్తి, ఫిబ్రవరి 6,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలానికి చెందిన రామభక్తులు మంగళ వారం అయోధ్య రామ మందిరా నికి బయల్దేరారు. ఈ సందర్భంగా రాయపర్తి మండలం బిజెపి నాయకులు రాపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో అయోధ్యకు వెళ్తున్న సందర్భంగా స్థానిక శ్రీరామ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామభక్తులు జై శ్రీరామ్ నినాదాలతో ర్యాలీగా అయోధ్యకు బయల్దేరారు. బయల్దేరిన వారిలో శ్రీనివాస్, రాజేందర్, సందీప్, వెంకన్న, రాములు, బ్రహ్మచారి, నాగయ్య, యాకుబ్, మైలారం, కాట్రపల్లి గ్రామాలకు చెందిన రామభక్తులు ఉన్నారు.

# భరోసా కేంద్రం లైంగిక దాడులకు గురైన బాధితులకు బాసటగా నిలుస్తుంది

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




వరంగల్, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): లైంగిక దాడులకు గురైన మహిళలు, బాలబాలికలకు భరోసా కేంద్రం ఆసరాగా నిలుస్తుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలో ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన భరోసా కేంద్రాన్ని రాష్ట్ర పోలీస్ డిజిపీ రవి గుప్తాతో అడిషనల్ డిజిపీలు షికా గొయల్, మహేష్ భగత్ తో కలిసి వర్చువల్ ద్వారా జనగాంలో నూతనంగా నెలకొల్పబడిన భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం వరంగల్ పోలీస్ కమిషనర్, జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్య, డిసిపీ సీతారాం శిలా ఫలకాన్ని ప్రారంబిచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ భరోసా కేంద్రం పనితీరును తెలియజేస్తూ, లైంగిక దాడులకు గురైన బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందన్నారు. ఇందులో భాగంగానే భాదితులకు న్యాయపరమైన సహకారంతో పాటు వైద్య, ఆర్థిక సహకారాన్ని అందించబడుతుందన్నారు. వీటితో పాటు బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందన్నారు. అవసరమైతే బాధితులకు భరోసా కేంద్రంలో ఆశ్రయం కల్పించబడటంతో పాటు బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రంలో లీగల్, మెడికల్ సిబ్బందితో పాటు ఇతర సహాయ సిబ్బందికి సంబందించి పూర్తిగా మహిళలు విధులు నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యంగా బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లనవసరం లేకుండా బాధితులకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించబడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, జనార్దన్ రెడ్డి, కృష్ణ, వెస్ట్ జోన్ కు చెందిన ఇన్స్ స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు, ఎస్ఐలు, భరోసా కేంద్రం సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన

- విద్యార్థులను హత్యచేసిన ఆటో డ్రైవర్ కు ఉరి శిక్ష విధించాలి
- హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్



నర్సంపేట, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపంవద్ద మంగళవారం విద్యార్థులతో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ హాజరై మాట్లాడుతూ భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్లో వార్డెన్, ఆటో డ్రైవర్ కలిసి ఇద్దరు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులను హత్య చేసి చంపి, ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నం చేశారు. కానీ ఇది ముమ్మాటికీ వార్డెన్, ఆటో డ్రైవర్ చేసిన హత్యే అన్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి కట్టు కథలు అల్లుతున్నారని పేర్కొన్నారు. హత్య జరిగి రెండు రోజులౌతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఎలక్షన్ల ముందు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళలకు రక్షణ కల్పిస్తామని బూటక మాటలు చెప్పి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేడు భువనగిరి ఎస్సీ హాస్టల్లో హత్యలు జరుగుతుంటే కనీసం ఈ విషయంపై స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ఆ ఇద్దరి బాధిత విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్ ను విధుల్లోంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. హత్య చేసిన ఆటో డ్రైవర్ పై చట్టపరంగా అరెస్టు చేసి ఉరి శిక్ష విధించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించకపోవడం ప్రభుత్వ అలసత్వాన్ని నిదర్శనమన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి నియమించి, విద్యా వ్యవస్థపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, గణేష్, నిఖిల్, వంశీ,

# ప్రత్యేక అధికారి భాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ విజయ్ సాగర్

- పంచాయితీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం



వర్ధన్నపేట, ఫిబ్రవరి 6(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ప్రత్యేక అధికారి పాలనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సందర్భంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రత్యేక అధికారిగా వర్ధన్నపేట తహశీల్దార్ విజయ సాగర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి రామారావు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు చేయవలసిన కార్యచరణ రూపొందించారు. ముఖ్యంగా సానిటేషన్ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం ప్రత్యేక అధికారిగా భాద్యతలు చేపట్టిన తహశీల్దార్ విజయ సాగర్ కు పంచాయితీ సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి విజయ్..

## రజనీకాంత్ స్పందన ఇదే!



చెన్నై: ప్రముఖ సినీ నటుడు విజయ్ ఇటీవల రాజకీయాల్లోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. 'తమిళగ వెట్రి కట్చి' పేరుతో కొత్త రాజకీయ పార్టీ నెలకొల్పుతున్నట్టు స్వయంగా ప్రకటించారు. విజయ్ రాజకీయ రంగ ప్రవేశంపై అగ్ర నటుడు రజనీకాంత్ స్పందించారు. కుమార్తె ఐశ్వర్య దర్శకత్వంలో ఆయన నటించిన చిత్రం 'లాల్ సలామ్'. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రజనీ మాట్లాడుతూ.. 'విజయ్‌కు నా శుభాకాంక్షలు' అని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. రజనీకాంత్ కూడా రాజకీయాల్లోకి రావాలని అనుకున్నారు. అయితే, ఆరోగ్యం సహకరించకపోవడంతో వెనక్కి తగ్గినట్లు ప్రకటించారు. జయలలిత మరణం తర్వాత అన్నాడీఎంకే అంతర్గత కుమ్ములాటలతో ప్రాభవం తగ్గడం, ఇటీవల డీఎండీకే (దేశీయ ముర్పోక్కు ద్రవిడ కళగం) అధినేత విజయ్‌కాంత్ కన్నుమూయడంతో తమిళ రాజకీయాల్లో శూన్యం ఏర్పడినట్లు రాజకీయ విశ్లేషకులు భావించారు. అధికార డీఎంకేను సీఎం స్టాలిన్, ఆయన తనయుడు ఉదయనిధి స్టాలిన్ మరింత బలోపేతం చేసే దిశగా పావులు కదుపుతున్న నేపథ్య ం లో విజయ్ పార్టీని ప్రక టించి, తమిళనాడులో ఏర్పడిన రాజకీయ శూన్యాన్ని భర్తీ చేసేందుకు సిద్ధమ య్యారు. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయదని చెప్పిన ఆయన, ఆ తర్వాత జరగబోయే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ నుంచి అభ్యర్థులు నిలబడతారని అన్నారు. మరో అగ్ర కథానాయకుడు కమల్‌హాసన్ కూడా 'మక్కల్ నీది మయ్యం' పార్టీ స్థాపించి తమిళ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న సంగతి తెలిసిందే.

**పార్టీ చిహ్నంపై కసరత్తు**

మరోవైపు విజయ్ 'తమిళగ వెట్రి కట్చి' పార్టీ చిహ్నంపై కసరత్తు మొదలైంది. ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేలా పార్టీ చిహ్నం ఉండేలా సూచించాలని ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ అభిమాన సంఘాల నిర్వాహకులతో సమాలోచనలు జరుపుతున్నారు. పార్టీ పేరును రిజిస్టర్ చేసిన సమయంలో 5 చిహ్నాలను ఎన్నికల కమిషన్‌కు అందజేశారని, అందులో మహిళలను ఆకట్టుకొనే విధంగా గుర్తు ఉన్నట్లు సమాచారం.

## మహిళతో అనుచిత ప్రవర్తన..

### మియాపూర్ సీఐ ప్రేమ్ కుమార్ సస్పెన్షన్

హైదరాబాద్ : ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ మహిళతో..అనుచితంగా ప్రర్తించిన మియాపూర్ సీఐపై వేటు పడింది. సీఐ ప్రేమ్ కుమార్ ను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే..నాలుగు నెలల క్రితం భార్య, భర్తల 498 కేసు విషయంలో మియపూర్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్‌ని కలిశారు. ఫిర్యాదు చేయడానికి వెళ్తే సీఐ దురుసుగా ప్రవర్తించాడని సదరు మహిళ సీపీకి ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదుతో సీపీ అవినాష్ మహంతి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఆమె పట్ల సీఐ అమర్యాదగా ప్రవర్తించాడని తేలండతో సస్పెండ్ చేస్తూ సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల పట్ల స్నేహపూర్వకంగా మెలగకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మోదీ, అమిత్ షా స్కెచ్, కాంగ్రెస్ లో కలవరం, అయోమయంలో సుమలత, సీట్లు డివైడ్ చేసిన ఢిల్లీ!

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించడానికి రాజకీయ వ్యూహం రచించేందుకు బీజేపీ, జేడీఎస్‌లు పొత్తు పెట్టుకున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో ఉన్న అన్ని లోక్ సభ సీట్లను గెలుచుకోవాలని బీజేపీ, జేడీఎస్‌లు పక్కాప్లాన్ చేస్తున్నాయి. ఢిల్లీలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా వ్యూహాలు రచించడంతోపాటు కర్ణాటకలోని లోక్ సభ నియోజక వర్గాల్లో చాలా నియోజకవర్గాలు ఇప్పటికే ఖరరు అయ్యాయి. కేంద్ర మంత్రి అమిత్ షా, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి మధ్య పొత్తు కుదిరింది.



కర్ణాటక రాష్ట్రంలోని మొత్తం 28 నియోజకవర్గాల్లో బీజేపీకి 24, జేడీఎస్‌కు నాలుగు లోక్ సభ నియోజకవర్గాలు వస్తాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. లోక్ సభ నియోజక వర్గాల కేటాయింపుపై ఇరు పార్టీల మధ్య సాగుతున్న చర్చలు దాదాపు ముగిసిపోయాయని, అధికారిక ప్రకటన మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇరు పార్టీలకు చెందినక సీనియర్ నాయకులు చెబుతున్నారు. జేడీఎస్ నేతలు బీజేపీ హైకమాండ్ నుంచి ఆరు లోక్‌సభ నియోజకవర్గాలను డిమాండ్ చేశారు. కర్ణాటకలోని మండ్య, హాసన్, చిక్కబళ్లాపూరం, కోలార్, తుమకూరు, బెంగళూరు రూరల్ నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాలని జేడీఎస్ పట్టుబట్టింది. అయితే ఆరు నియోజకవర్గాల్లో నాలుగింటిని వదులుకోవాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు సమాచారం. బీజేపీకి ఏయే నియోజకవర్గాలు, జేడీఎస్‌కు ఏయే నియోజకవర్గాలు అనే పూర్తి సమాచారాన్ని ఢల్లీకి చెందిన ఓ సీనియర్ నాయకుడు చెప్పారని కన్నడ మీడిమా తెలిపింది. కర్ణాటకలోని లోక్ సభనియోజక వర్గాలు, బీజేపీ పోటీ చేస్తున్న నియోజక వర్గాలు!

## 'చంద్రబాబుకు ఒంటరిగా పోటీ చేసే ధైర్యం లేదు'..

### ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి విమర్శలు



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సీఎం జగన్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు. 'సీఎం జగన్ రూ. 2లక్షల 53 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశారు. ఎన్నికల్లో ఎలా లబ్ధి పొందాలో ప్రతిపక్షం ఆలోచిస్తోంది. నాయకుడికి ఉండాల్సిన లక్షణం చంద్రబాబుకు లేదు. మీకు మంచి జరిగితేనే నాకు అండగా నిలబడండి అని సీఎం జగన్ చెప్పారు. నాయకత్వం అంటే సీఎం జగన్‌ది. మేనిఫెస్టోలోని ప్రతి హామీని సీఎం జగన్ నెరవేర్చారు. సీఎం జగన్ పాలనలో పేదరికం తగ్గింది. కరోనా కష్టకాలంలో కూడా పేదవాడికి తోడుగా సీఎం జగన్ నిలబడ్డారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు మంచి చేసింది కనుకనే ఈరోజు ధైర్యంగా చెప్పుకుంటున్నాం' అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

## హెచ్1బీ వీసా హెూల్డర్లకు బిగ్ రిలీఫ్..

### ఆ బిల్లుకు బైడెన్ సర్కార్ గ్రీన్ సిగ్నల్!!

వీసా దారులకు బిగ్ రిలీఫ్ ఇచ్చే నిర్ణయం తీసుకుంది బైడెన్ సర్కార్ . వర్క్ ఆథరైజేషన్ బిల్లు ఆమోదానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక బైడెన్ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయంతో లక్ష మంది %ష్ట్ర% 4 వీసాదారులు, %ష్ట్ర1ఎ% వీసా దారుల భాగస్వాములు, %ష్ట్ర1ఎ% వీసా దారుల పిల్లలకు లబ్ధి జరగనుంది. గ్రీన్ కార్డ్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేలమంది ఇండియన్ టెక్నాలజీ ప్రొఫెషనల్స్ కు బైడెన్ సర్కార్ తీసుకున్న ప్రస్తుత నిర్ణయం లబ్ధిని చేకూరుస్తుంది. గ్రీన్ కార్డ్ పొందకపోతే హెచ్ వన్ బి వీసాదారుల పిల్లలు ఒక నిర్ణీత వయసు తర్వాత అమెరికాను వీడి వెళ్లి పోవాల్సి ఉంటుంది. హెచ్ వన్ బి వీసాదారుల మీద ఆధారపడే భాగస్వాములు హెచ్ 4 వీసాదారులు ఉద్యోగం చేయడానికి తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ ఐ 765 పొందాల్సి ఉంటుంది. ఇది వచ్చేవరకు వారితో ఇళ్లకే పరిమితం కావలసి వస్తుంది. నైపుణ్యం ఉన్నప్పటికీ పని చేయలేని పరిస్థితి హెచ్ 4 వీసాదారులకు ఉంటుంది. ఇప్పుడు అమెరికా ప్రభుత్వం ప్రస్తుతం తీసుకున్న ఈ




నిర్ణయం వీరందరికీ కాస్త ఊరటనిచ్చింది. అమెరికాలో వలస వచ్చిన వారికి పర్మినెంట్ రెసిడెన్సీ హక్కులు కల్పించే గ్రీన్ కార్డ్ విషయంలో ఆటోమేటిక్ వర్క్ ఆథరైజేషన్ కల్పించే విధంగా రూపొందించిన బిల్లుకు ఆమోదం తెలుపుతామని బైడెన్ ప్రభుత్వం ప్రకటించడంతో గ్రీన్ కార్డ్ కోసం ఎదురుచూస్తున్న ఇండియన్ టెక్నాలజీ ప్రొఫెషనల్స్ కు పెద్ద ఊరట లభించింది. బైడెన్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో వర్క్ ఆథరైజేషన్ బిల్లు కింద ఏటా పద్దెనిమిది వేల మందికి వర్క్ బేస్డ్ గ్రీన్ కార్డును జారీ చేస్తారు. దీంతో ఐదు సంవత్సరాలలో ఒక లక్ష యాభై ఎనిమిది వేల మందికి లబ్ధి కలుగుతుంది. అంతేకాదు ప్రతి సంవత్సరం ఏడాదికి 25 వేల మందికి కే 1, కే 2, కే 3 నాన్ ఇమిగ్రెంట్ గా ఉన్న వారికి లబ్ధి జరుగుతుంది. లక్ష మంది హెచ్ 4 వీసా దారులకు తమ జీవిత భాగస్వామి పనిచేసే ప్రాంతంలో ఉద్యోగం చేసే అవకాశం కూడా లభిస్తుంది. అధికార డెమొక్రాట్ లు, ప్రతిపక్ష రిపబ్లికన్ మధ్య సుదీర్ఘ చర్చ తర్వాత జాతీయ భద్రత ఒప్పందానికి సెనేట్ ఆమోదం లభించింది. అమెరికా కొత్తగా తీసుకు వస్తున్న ఈ బిల్లు అమెరికాను బలోపేతం చేయడంతోపాటు, సరిహద్దులను మరింత సురక్షితం చేస్తుందని యూఎస్ ప్రెసిడెంట్ బైడెన్ పేర్కొన్నారు.

## బాలయ్యకు వైసీపీ ఎమ్మెల్యే చురకలు



రెండో రోజు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. టీడీపీ సభ్యులు.. స్పీకర్ పోడియాన్ని చుట్టుముట్టడం, సభా కార్యకలాపాలను అడ్డుకోవడం పట్ల వైఎస్ఆర్సీపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో వైఎస్ఆర్సీపీ సభ్యుడు కొఠారి అబ్బయ్య చౌదరి.. ప్రతిపక్షాలను ఉద్దేశించి విమర్శలు చేశారు. టీడీపీ సభ్యుడు నందమూరి బాలకృష్ణ విజిల్ వేయడాన్ని తప్పుపట్టారు. తొడలు కొడితేనో, విజిల్స్ వేస్తేనో కుర్చీలు కదలవని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రావాలంటే ప్రజల ఆశీర్వద బలం ఉండాలని అన్నారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో అబ్బయ్య చౌదరి మాట్లాడారు. స్పీకర్ స్థానం వద్దకు వచ్చి ఆందోళన చేయడం అనైతికమంటూ మండిపడ్డారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రజల కోసం ప్రభుత్వం చేసిన, వారికి తెలియ జేయాల్సిన విషయాలను పక్కదోవ పట్టించడానికే టీడీపీ సభ్యులు ఇలా సభా కార్యకలాపాలను అడ్డుకుంటోన్నారని విమర్శించారు. టీడీపీ సభ్యులు స్పీకర్‌పై దాడికి దిగడం.. వారి విలువల్లేని రాజకీయాలకు నిదర్శనమని కొఠారి అబ్బయ్య చౌదరి ఆరోపించారు. నోటికి వచ్చిన మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకోవడానికి ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. తమ ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకం కూడా పేదల కోసమేనని, వాటిపై విమర్శలు, ఆరోపణలు చేయడం టీడీపీకి మాత్రమే దక్కిందని మండిపడ్డారు. నాడు-నేడు ద్వారా విద్యా వ్యవస్థ రూపురేఖలు పూర్తిగా మార్చివేశామని, చిన్న పిల్లలకు మేనమామలా, కుటుంబంలో వ్యక్తిగా జగన్ అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారని చెప్పారు. వైద్య రంగాన్ని ప్రతీ పేదవాడికి చేరువ చేస్తోన్నమని, దీనికోసం ఆరోగ్యశ్రీని కవరేజీని 25 లక్షల రూపాయలకు పెంచామని గుర్తు చేశారు.

## హుటాహుటిన ఢిల్లీకి చంద్రబాబు

### బీజేపీతో పొత్తుపై ఇదే చివరి ప్రయత్నం

సార్వత్రిక ఎన్నికలు సమీపించిన ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఆ దిశగా ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఆరు విడతల్లో 75కు పైగా అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాలకు అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. సిద్ధం బహిరంగ సభలతో ఎన్నికల ప్రచారానికీ శ్రీకారం చుట్టింది. అటు తెలుగుదేశం పార్టీ కూడా ఎన్నికల ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోంది. రా.. కదలిరా పేరుతో ఆ పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలను ఏర్పాటు చేస్తోన్నారు. జనసేనతో పొత్తు ఉన్న నేపథ్యంలో సీట్ల పంపకాలు, అభ్యర్థుల జాబితాపైనా కసరత్తు సాగిస్తోన్నారు. తమ కూటమిలోకి బీజేపీని కూడా కలుపుకోవాలని భావిస్తోంది తెలుగుదేశం పార్టీ. దీనికోసం చంద్రబాబు చేయని ప్రయత్నం అంటూ ఏదీ లేదు. జనసేన సైతం ఇదే కోరుకుంటోంది. ఉమ్మడిగా వైఎస్ఆర్సీపీని ఎదుర్కొనాలని భావిస్తోంది. బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షురాలు పురంధేశ్వరి కూడా టీడీపీ-జనసేనతో కలిసి ఎన్నికలకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నారు. ఈ పరిణామాల మధ్య చంద్రబాబు బుధవారం ఢిల్లీ పర్యటనకు బయలుదేరి వెళ్లనున్నారు. రాత్రి ఢిల్లీకి వెళ్తారు. గురువారం ఉదయం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో



వేర్వేరుగా సమావేశమౌతారు. పొత్తు అంశాలపై చర్చిస్తారు. సీట్ల పంపకాల గురించీ మాట్లాడతారు. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి ఎంతో సమయం లేదు. జనసేనతో సీట్ల పంపకాలు, అభ్యర్థుల తుది జాబితా కొలిక్కి రావట్లేదు. ఈ నేపథ్యంలో- బీజేపీతో పొత్తుపై చంద్రబాబు చేస్తోన్న చివరి ప్రయత్నం ఇదే కానుంది. పొత్తుపై బీజేపీ పెద్దలను ఒప్పించేలా చంద్రబాబు కసరత్తు పూర్తి చేశారని అంటున్నారు. చంద్రబాబు పర్యటన తరువాత పవన్ కల్యాణ్ కూడా ఢిల్లీ వెళ్తారని అంటున్నారు. సీట్ల పంపకాలపై ఈ నెల 8వ తేదీన చంద్రబాబు, పవన్ కల్యాణ్ మలి విడత భేటీ కానున్న విషయం తెలిసిందే. ఈ సమయంలో చంద్రబాబు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజేపీ కూడా తమతో కలిస్తే జనసేనతో సీట్ల పంపకాల వ్యవహారం మరింత ఆలస్యమౌతుందనే అభిప్రాయాలు ఉన్నాయి.

## టీడీపీ రాగానే మళ్లీ అన్న క్యాంటీన్లు..

### మంగళగిరిలో నారా భువనేశ్వరి హామీ..!



ఏపీలో టీడీపీ హయాంలో ఐదు రూపాయలకే పేదలకు పట్టెడన్నం పెట్టిన అన్న క్యాంటీన్లు ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం రాగానే మూతపడ్డాయి. ఆ తర్వాత పలు చోట్ల టీడీపీ నేతలు స్వయంగా వీటిని తిరిగి ప్రారంభించడమే కాకుండా విజయవంతంగా నడుపుతున్నారు. ఇలాంటిదే మరో క్యాంటీన్ ను ఇవాళ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని రేవేంద్రపాడు గ్రామంలో టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రారంభించారు. మంగళగిరిలో తన నిజాం గెలవాలి యాత్రను కొనసాగిస్తున్న నారా భువనేశ్వరి.. గతంలో చంద్రబాబు అరెస్టు వార్త విని చనిపోయిన ఏడుగురు టీడీపీ సానుభూతిపరుల కుటుంబాలతో భేటీ అవుతున్నారు. ఈ యాత్రలో భాగంగా మంగళగిరికి వచ్చిన భువనేశ్వరి.. రేవేంద్రపాడు గ్రామంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఐదు రూపాయలకే గతంలో శ్రీకారం చుట్టారని తెలిపారు. ఏడాదిలోనే 368 క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. ఇలా ప్రారంభించిన ఒక్కో క్యాంటీన్‌లో రోజుకు దాదాపు 1000 మందికి భోజనం అందించామని భువనేశ్వరి తెలిపారు. ఇలా రోజుకు సుమారు 2.25 లక్షల మంది అన్న క్యాంటీన్ల ద్వారా లబ్ధి పొందుతున్నారని గుర్తుచేశారు. చంద్రబాబు కృషి హయాంలో అన్న క్యాంటీన్లు విజయవంతంగా నడిపినా 2019లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం అన్నా క్యాంటీన్‌లను ధ్వంసం చేయడం ద్వారా నిలిపివేసిందని ఆమె విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడులో "అన్నా క్యాంటీన్"ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

:
తెలుగు చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది సమంత. సమంత సక్సెస్ రేట్ చాలా ఎక్కువ. అందుకే ఆమె కెరీర్ బిగినింగ్ నుండి వెనక్కి తిరిగి చూసుకోలేదు.అయితే గత కొంతకాలంగా పర్సనల్ లైఫ్ లో ఇబ్బందులు ఎదుర్కొంటుంది. నాగ చైతన్య తో విడాకులు, అదే సమయంలో మాయోసైటిస్ బారినపడి డిప్రెషన్ కు గురైంది. నాగ చైతన్య సమంత ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కానీ పెళ్ళైన నాలుగేళ్లకే వైవాహిక బంధానికి ముగింపు పలికారు. తాము ఇకపై కలిసి ఉండలేమంటూ అధికారికంగా విడాకుల ప్రకటన చేశారు.

ఈ జంట విడిపోయి రెండేళ్లు అవుతున్నా వారి గురించి ఏదో ఒక వార్త తరచూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంటుంది. తాజాగా సమంత రెండో పెళ్లి చేసుకోబోతుంది అంటూ కథనాల వెలువడుతున్నాయి. నాగ చైతన్య మీద కోపంతో సమంత ఈ నిర్ణయం తీసుకుంది అంటూ పుకార్లు వినిపిస్తున్నాయి. కాగా ఈ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తెలుస్తుంది. గతంలో కూడా చాలా సార్లు సమంత రెండో పెళ్లిపై రూమర్స్ వచ్చాయి.ఓ సందర్భంలో రెండో పెళ్లి వార్తలపై సమంత స్పందిస్తూ .. మరో పెళ్లి చేసుకునే ఆసక్తి ఏమాత్రం తనకు లేదని.. పైగా విడాకులు తీసుకున్న తర్వాత పెళ్లిళ్లు చేసుకున్న జంటలు ఎక్కువగా విడిపోతున్నారు అంటూ కామెంట్స్ చేసింది. కాబట్టి సమంత రెండో వివాహం మీద వస్తున్న పుకార్లలో ఏమాత్రం నిజం లేదు. ఇక ఖుషి తర్వాత సినిమాలకు బ్రేక్ ఇచ్చిన సమంత మయోసైటిస్ వ్యాధికి ట్రీట్మెంట్ తీసుకుంటుంది. పలు దేశాల్లో సమంత సంచరించింది. కొద్ది రోజులగా ఇంట్లోనే ఉండి రెస్ట్ తీసుకుంటుంది.ఇక త్వరలో సమంత వెబ్ సిరీస్ సిటాడెల్ తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఈ సిరీస్ కి డబ్బింగ్ చెబుతున్న ఫోటోలు షేర్ చేసింది. ఇది హాలీవుడ్ సిరీస్ సిటాడెల్ కి రీమేక్ గా ఇండియన్ వెర్షన్ లో వస్తుంది. సిటాడెల్ కోసం సమంత కఠిన యాక్షన్ స్టంట్స్ చేశారు. సమంత యాక్షన్ అవతార్ ఓ రేంజ్ లో ఉంటుందని సమాచారం. నెక్స్ట్ రామ్ చరణ్ కి జంటగా దర్శకుడు బుచ్చిబాబు మూవీలో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.



**నాగ చైతన్య మీద కోపంతో రెండో పెళ్లికి సిద్ధమైనల**



# డేట్ మిస్ అయ్యే ప్రసక్తే లేదు.

సలార్ సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషనల్ హిట్ కొట్టాడు డార్లింగ్ ప్రభాస్. నెక్స్ట్ పాన్ ఇండియా కాకుండా పాన్ వరల్డ్ ని టార్గెట్ చేస్తూ కల్కి సినిమాతో ఆడియన్స్ ముందుకి రాబోతున్నాడు.

నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న కల్కి 2898ఎడి పై భారీ అంచనాలున్నాయి. వరల్డ్ వైడ్గా ఊహించని రేంజ్లో సినిమాను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అందుకే%ొా% ప్రమోషన్స్‌ను హాలీవుడ్ రేంజ్‌లో ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే కల్కి గ్లింప్స్‌ను హాలీవుడ్ సినిమాల తరహాలో అమెరికాలో జరిగే కామిక్ కాన్ ఈవెంట్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. ఇప్పుడు టీజర్‌ను కూడా హాలీవుడ్ గడ్డపైనే రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తుంది. అమెరికాలో పలు హాలీవుడ్ సినిమాల టీజర్స్‌ని మొదటగా ప్లే చేసే హైయెస్ట్ వ్యూవర్ షిప్ కలిగిన సూపర్ బౌల్ ఈవెంట్‌లో కల్కి టీజర్‌ని ప్రెజెంట్ చేసే విధంగా సన్నాహాలు చేస్తున్నారట.

ఒకవేళ ఇదే జరిగితే%ొా% ఇండియన్ సినిమా నుంచి వెళ్లిన మొదటి సినిమాగా కల్కి నిలుస్తుంది. అలాగే కల్కి రీచ్ నెక్స్ట్ లెవల్ అనేలా ఉంటుందనే చెప్పాలి. ప్రస్తుతం వినిపిస్తున్న సమాచారం ప్రకారం%ొా% కల్కి టీజర్‌ను ఫిబ్రవరి సెకండ్ వీక్‌లో రిలీజ్ చేసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే కల్కి మే 9న రిలీజ్ కానుందని మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసారు. అయితే కల్కి షూటింగ్ ఇంకా జరుగుతూ ఉండడంతో సినిమా చెప్పిన డేట్ కి రిలీజ్ అవుతుందా లేదా అనే డౌట్ అభిమానుల్లో ఉంది. మేకర్స్ నుంచి వస్తున్న సమాచారం ప్రకారం%ొా% కల్కి మే 9ని మిస్ అయ్యే ప్రసక్తే లేదు. ఈ డేట్ వైజయంతీ మూవీస్ కి చాలా స్పెషల్%ొా% పైగా ఇప్పుడు జరుగుతున్న షూటింగ్ కల్కి పార్ట్ 2కి సంబంధించినది. పార్ట్ 1 షూటింగ్ ఎప్పుడో కంప్లీట్ అయ్యిందట. పార్ట్ 1 పోస్ట్ ప్రొడక్షన్ కూడా మొదలు పెట్టేసి ఉంటాడు నాగ్ అశ్విన్ సో కల్కి రిలీజ్ డేట్ మిస్ చేసే అవకాశం కనిపించట్లేదు.



# ఆ రెండు సినిమాలతో చిరంజీవి ఎందుకు సక్సెస్ అందుకోలేక పోయడంటే..?

ఒకప్పుడు చిరంజీవి హీరోగా ఒక సినిమా వస్తుంది అంటే ప్రేక్షకుల్లో విపరీతమైన అంచనాలు ఉండేవి. ఆ సినిమాని మొదటి రోజు మొదటి షో చూడడానికి ప్రతి ప్రేక్షకుడు కూడా ఎక్కువ ఇంట్రెస్ట్ చూపించేవాడు.ఇప్పటి లాగా అప్పుడు టికెట్స్ బుకింగ్స్ యాప్స్ ఏమి లేవు కాబట్టి ఆయన సినిమా టికెట్ల కోసం గంటల తరబడి చాలామంది అభిమానులు క్యూ లైన్ లో నిల్చునే వారు, ఇక టికెట్లు దక్కించుకోవడానికి అప్పుడప్పుడు కొట్టుకునేవారు.అలాగే టికెట్స్ కోసం లైన్ లో నుంచుంటే ఒక్కొక్కరి చొక్కాలు కూడా చిరిగిపోయేవి. ఇక మాస్ లో ఫుల్ ఫాలోయింగ్ ఉన్న చిరంజీవి ఒక దర్శకుడు తో చేసిన రెండు సినిమాలు మాత్రం పెద్దగా ఆడకపోవడం అనేది ఇప్పటికీ ఆయనకి ఒక తీరని లోటు గా మిగిలిపోయిందనే చెప్పాలి. అవి ఏ సినిమాలు అంటే కె విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన ' స్వయం కృషి ', 'అపద్బాంధవుడు' ఈ రెండు సినిమాలు కూడా విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, కమర్షియల్ గా మాత్రమే ఈ సినిమాలు పెద్దగా సక్సెస్ సాధించలేదు.దానికి కారణం ఏంటి అంటే అప్పటికే చిరంజీవి మాస్ హీరోగా తన స్టామినా ఏంటో ప్రూవ్ చేసుకున్నాడు. ఇక అలాంటి సమయంలో ఇవి చాలా క్లాస్ సినిమాలు కాబట్టి వీటిని చూసి చిరంజీవి అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. చిరంజీవి సినిమా అంటే స్క్రీన్ మీద ఫైట్లు, పాటలు, డాన్స్ లతో థియేటర్ దద్దరిల్లి పోయేది, కానీ అవి ఏమీ ఈ సినిమాలో ఉండవు. కాబట్టి ఈ సినిమాని చూడటానికి ప్రేక్షకులు ఎవరు పెద్దగా ఆసక్తి చూపించలేదు. అందువల్లే ఈ సినిమాలు పెద్దగా ఆడలేదని చెప్పాలి. ఇక ఇది ఇలా ఉంటే ప్రస్తుతం చిరంజీవి వశిష్ఠ డైరెక్షన్ లో విశ్వంభర అనే సినిమా చేస్తున్నాడు. చిరంజీవి 70 సంవత్సరాల వయసుకు దగ్గరలో ఉన్న కూడా ఈ సినిమా కోసం విపరీతంగా కష్ట పడుతున్నట్లుగా తెలుస్తుంది.

# 'ఈగల్' టీమ్ డేరింగ్ స్టెప్..

## అందుబాటు ధరలో మూవీ టికెట్స్.. మల్టీప్లెక్స్‌లో ఎంతంటే?


హైదరాబాద్: చిత్ర పరిశ్రమ మంచి కోరి సంక్రాంతి పోటీ నుంచి తప్పుకొంది 'ఈగల్' (%ఝుఖస్త్రశ్రీవ వీశీజఱవ%). రవితేజ (%ు్రజఱ ుఎయఝ%) కథానాయకుడిగా కార్తిక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా మూవీ టీమ్ కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణంగా కొత్త సినిమాలు, అందునా అగ్ర కథానాయకులవైతే టికెట్ ధరలు పెంచి మరీ ప్రదర్శిస్తున్నారు. అందుకు భిన్నంగా సగటు ప్రేక్షకుడికి అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను తగ్గించింది.

తెలంగాణలో మల్టీప్లెక్స్‌లలో రూ.200, సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో రూ.150కే 'ఈగల్' మూవీ టికెట్ ధరలను పరిమితం చేసింది. అత్యధికంగా మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధర రూ.295 నిర్ణయించే అవకాశం ఉన్నా, సినిమాను వీలైనంత ఎక్కువమందికి చేరువ చేసే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బుకింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. అత్యధిక మల్టీప్లెక్స్ స్క్రీన్‌లలో టికెట్ రూ.200 మాత్రమే చూపిస్తోంది. ఫిబ్రవరి, మార్చిలో విద్యార్థులకు పరీక్షలు జరిగే సమయం కావడంతో చాలా మంది సినిమాలకు దూరంగా ఉంటారు. ఈ క్రమంలో కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో చిత్ర బృందం ఈ నిర్ణయం తీసుకుంది.

సినిమాపై సంతృప్తి వ్యక్తం చేసిన రవితేజ

ఇటీవల ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్



నిర్వహించగా, తాజాగా ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. రవితేజతో పాటు, చిత్ర బృందం కలిసి ఈ సినిమాను చూసింది. కార్తిక్ ఘట్టమనేని టేకింగ్‌పై రవితేజ సంతృప్తి వ్యక్తం చేశారు. స్క్రీనింగ్ పూర్తయిన తర్వాత దర్శకుడు, చిత్ర నిర్మాతకు శుభాకాంక్షలు చెప్పారు. అనుపమ పరమేశ్వరన్ కావ్య థాపర్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రంలో నవదీప్, అవసరాల శ్రీనివాస్, అజయ్ ఘోష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ట్రెండ్ అవుతున్న రవితేజ ర్యాప్ సాంగ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విశాఖకు చెందిన షిషోర్ అనే యువకుడు రవితేజ లైఫ్ జర్నీని ర్యాప్ సాంగ్ రూపంలో ఆలపించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇది సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతుండగా, ఆ పాటలో రవితేజ సినిమాల్లోని సీన్స్‌ను జోడించిన వీడియో ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఆ వీడియోను షేర్ చేసింది. 'ఈ వీడియో ఇంకా బాగుంది' అని ట్వీట్ చేసింది